

ఎన్జీ కళాశాల మైదానం గోడపై కూర్చుని హాయిగా గడుపుతున్న సీనియర్ సిటిజన్స్



• రిలీఫ్ సెంటర్

ఆత్మీయ వేదిక

• మనసారా పలకరింపులు.. ఎన్నో అంశాలపై చర్చలు
• కష్ట సుఖాలు చెప్పుకుంటూ.. సరదా సంభాషణలు
• ఎన్జీ కళాశాల మైదానం గోడపై విరబూస్తున్న నవ్వులు

సండే స్పెషల్

రామగిరి (నల్లగొండ) : వారిలో కొందరు మలిసంధ్యకు చేరువైన పెద్దలు.. జీవితాలను కాచి వడపోసిన అనుభవజ్ఞులు.. వివిధ రంగాల్లో నిష్ణాతులు.. సామాజిక.. ఆర్థిక.. రాజకీయ.. కుటుంబ వ్యవహారాల్లో తలపండిన వారు. మరికొందరు రిటైర్మెంట్‌కు దగ్గరైన వారు.. వారంతా ప్రతి రోజు ఒకచోట చేరితే ఎలా ఉంటుంది. దేశం ఎదుర్కొంటున్న సమస్యల నుంచి ప్రపంచ రాజకీయాల వరకు చర్చిస్తారు. విదేశాల్లో ఉంటున్న తమ పిల్లల గురించి, వారు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రస్తావిస్తుంటారు. వర్తమాన అంశాలపై మంచి చెడులను విశ్లేషించడంతో పాటు మలిదశలో ఎదురయ్యే ఆరోగ్య సమస్యలకు పరిష్కారం వెతుకుతారు. రోజూ వచ్చే తమ సవాసగాళ్లు ఒక్కరోజు కనిపించకపోతే తల్లడిల్లుతుంటారు.. ఇక్కడ చేరిన పెద్దల అనుభవాలను తెలుసుకోవడానికి పిన్నలు కూడా వారి వద్దకు చేరి చర్చల్లో పాలుపంచుకుంటున్నారు. వివిధ అంశాలపై వారి సూచనలు.. సలహాలు తీసుకుంటూ కనిపిస్తారు..

ఇదంతా నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కళాశాల మైదానం వద్ద ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం కనిపించే అద్భుత దృశ్యం. గడిచిన ముప్పై, నలభై ఏళ్లుగా పెద్దలు ఈ మైదానం గోడపై కూర్చొని జరిపే చర్చలు ఆసక్తిగా ఉంటాయి.. వీరి మాటలు వినేందుకే పలువురు ఇక్కడికి రోజూ వస్తారంటే అతిశయోక్తి కాదు...



మూడు అడుగుల గోడ అనేక ముచ్చట్లకు వేదిక. గజిబిజిగా మారిన ఆధునిక జీవనంలో నిర్లక్ష్యానికి గురవుతున్న వృద్ధులు.. శారీరక, మానసిక సమస్యలు ఎదుర్కొంటూ.. పలకరించే వారులేక మనోవేదనకు గురవుతున్నవారికి ఈ పిట్ట గోడ కబుర్లకు నిలయమైంది. నల్లగొండ జిల్లా కేంద్రంలో ఎన్జీ కళాశాల ప్రవేశ రోడ్డు వెంట ఉన్న ఒక చిన్న గోడ ఉదయం, సాయంత్రం వేళ ఆత్మీయ పలకరింపులతో కనిపిస్తూ.. వృద్ధుల సెంటర్ పాయింట్‌గా నిలిచింది. నిత్యం ఇక్కడకు వచ్చేవారు కిలకిలనవ్వులతో హాయిగా, ప్రశాంతంగా గడుపుతారు. తమ కుటుంబాల్లో ఎదురవుతున్న సమస్యలు చెప్పకుంటూ, తమ జీవితపు అనుభవాలను పంచుకుంటూ సమయాన్ని గడుపుతుంటారు. 'ఎంత ముఖ్యమైన పనైనా వదులుకుంటాం.. కానీ రోజూ ఇక్కడికి వచ్చి మాట్లాడుకోవడం మాత్రం మానుకోం' అంటున్నారంటే ఈ గోడతో వారితో ఉన్న అనుబంధం ఎలాంటిదో చెప్పవచ్చు.

లాఫింగ్ క్లబ్‌గా...



ఉదయం, సాయంత్రం రోజూ కాసేపు వాకింగ్ చేసి అనంతరం ఈ గోడపై కూర్చుంటాం. జోకులు వేసుకుంటూ అందరం నవ్వుకుంటాం. లాఫింగ్ క్లబ్‌గా ఫీలవుతుంటాం. దీని వల్ల మనసుకు తేలికగా ఉంటుంది.

- కె.సత్తయ్య, రిటైర్డ్ లైన్‌మన్

నవ్వుతో ఆరోగ్యం



నవ్వడం వల్ల మంచి ఆరోగ్యం లభిస్తుంది. ఆలోచనలతో ఒత్తిడికి గురవడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. అందరం కలిసి ఒక చోట కూర్చొని రోజూ గంట సేపు నవ్వుతూ మాట్లాడుకుంటాం. దానివల్ల ఆ రోజంతా హాయిగా ఉంటుంది.

- కొంగరి భిక్షం

ఒత్తిడి తగ్గుతుంది..



రోజూ పనులతో బిజీగా గడుపుతుంటా. వ్యాపారంలో చికాకులు, సమస్యలు, ఆలోచనలో మానసికంగా ఒత్తిడికి లోనవుతుంటాను. కాసేపు ఇక్కడ కూర్చోవడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. మళ్లీ ఆ రోజు ఫ్రెష్‌గా మొదలు అవుతుంది.

- పల్లెర్ల యాదగిరి

హాయిగా గడుపుతాం



పని ఒత్తిడిలో ఉన్నా మేము కబుర్లతో కాలక్షేపం చేస్తాం. ఆత్మీయంగా పలకరించుకుంటాం. మాలోని బాధలను చర్చించుకుంటాం. మాట్లాడుకున్న తర్వాత మంచిగా, తేలికగా భావిస్తాం. అంతేకాదు జోకులు వేసుకుంటూ ఆనందగా గడుపుతాం.

-వెంకట్‌రెడ్డి, టీచర్

ప్రతి రోజూ రావాల్సిందే..



జీవితమంతా కుటుంబం కోసం కష్టపడ్డాను. ఆస్తులు అంతస్తులు సంపాధించి పెట్టాను. కానీ శేష జీవితంలో మనసుకు ప్రశాంతత కావాలి. ఇంట్లో ఉంటే బోర్ కొడుతుంది. అందరితో కలిసి కాసేపు ముచ్చట్లు చెప్పుకుంటే మనసు ప్రశాంతంగా ఉంటుంది. ఎంత ముఖ్యమైన పని ఉన్నా.. రోజూ ఇక్కడికి రాకుండా ఉండలేను.

- నేలంటి కృష్ణయ్య, సీనియర్ సిటిజన్

అనుభవాలు నెమరువేసుకుంటాం..



జీవితంలోని అనుభవాలను నెమరువేసుకుంటాం. గడిచిన రోజుల్లో జరిగిన సంఘటనలు గుర్తు చేసుకుంటూ కాసేపు నవ్వుకుంటూ హాయిగా గడుపుతాం. ఎంత పని ఉన్నా రోజూ ఉదయం, సాయంత్రం అందరం ఇక్కడికి వస్తాం. బాధలు, సంతోషాలు అందరం కలిసి పంచుకుంటాం.

-నలపరాజు సత్తయ్య, రిటైర్డ్ లైన్‌మన్

పౌర హక్కుల నేతల నిర్బంధం తగదు

నకిరేకల్ : భద్రాది కొత్తగూడెం జిల్లాలోని మణుగూరు ప్రాంతంలోని కరకగూడెంలో జరిగిన బూటకపు ఎన్‌కౌంటర్ విషయమై నిజ నిర్ధారణకు వెళ్తున్న పౌర హక్కుల సంఘం నేతలను పోలీసులు నిర్బంధించడాన్ని ఎఐకేఎం ఎస్ జిల్లా కార్యదర్శి అంబటి చిరంజీవి ఖండించారు. నకిరేకల్‌లో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్‌కౌంటర్ అయితే నిజ నిర్ధారణ కమిటీని అనుమతించాలని కోరారు.

శాలిగౌరారం: భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో పోలీసుల కాల్పుల్లో ఆరుగురు మరణించిన ఘటనపై నిజనిర్ధారణ చేయడానికి వెళ్తున్న 14 మంది పౌరహక్కుల సంఘం నాయకులను పోలీసులు అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అరెస్ట్ చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఏచూరి మరణం దేశానికి తీరని లోటు



సమావేశంలో మాట్లాడుతున్న సలీం

నల్లగొండ టౌన్: సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం దేశానికి తీరని లోటని ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు ఎం.డి. సలీం అన్నారు. శనివారం స్థానిక బాలికల కళాశాలలో నిర్వహించిన ఏచూరి సంతాప సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఏచూరికి నివాళి అర్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుధారాణి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్, కార్యదర్శి కంభంపాటి శంకర్, స్పందన, అంజలి, మౌనిక, కల్పన, రాధిక, స్వప్న, మమత, మానస, పూజ, పాల్గొన్నారు.

నార్కట్‌పల్లిలో..

నార్కట్‌పల్లి : సీతారాం ఏచూరి మరణం ప్రజా ఉద్యమాలలకు తీరని లోటు అని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు వెంకటేశ్వర్లు , మండల కార్యదర్శి చెరుకు పెద్దులు అన్నారు, శనివారం మండల కేంద్రంలో బస్టాండ్ సెంటర్లో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. కార్యక్రమంలో మండల నాయకులు కల్లూరి యాదగిరి, చింతపల్లి బయన్న, కోప్పు శ్రవణ్ కుమార్, ఆమనగంటి ఐలయ్య, దండు రవి, సైదులు, మిర్యాల రాములు, అర్దం శ్రీను, మహ్మద్ అలీ, వేను, నరేష్, సైదులు ఉన్నారు.

బెల్టు దుకాణాలు మూసివేయాలని ర్యాలీ



మునుగోడు : చల్మెడలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మునుగోడు: బెల్టు దుకాణాలు మూసివేయాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు శనివారం మండలంలోని చల్మెడ, కోతులారం గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. మద్యానికి బానిసైతే కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు వట్టికోట శేఖర్, మాజీ ఎంపీపీలు పాలగోని సత్యం గౌడ్, కర్నాటి స్వామి యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, భీమనపల్లి సైదులు, వేమిరెడ్డి జితేందర్ రెడ్డి, జాల వెంకన్న యాదవ్, మిర్యాల వెంకన్న, బాతరాజు సత్తయ్య, కర్నాటి రామకృష్ణ పాల్గొన్నారు.

ఘనంగా 'హిందీ దివస్' వేడుకలు



చిట్యాల: ఆరెగూడెంలో హిందీ దివస్‌లో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



చండూరు : గాంధీజీ పాఠశాలలో..

చిట్యాల: మండలంలోని చిట్యాల జెడ్పీహెచ్ఎస్, ఆరెగూడెం యూపీఎస్‌లలో శనివారం హిందీ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల హిందీ భాషోపాధ్యాయులు ఎండి.సాధిక్, రేవతిల ఆధ్వర్యంలో హిందీ భాష అవశ్యకతపై అవగాహన కల్పించారు. అనంతరం పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలో విద్యార్థులు హిందీ భాషా ప్రాముఖ్యతపై పలు ప్రదర్శనలు ఇచ్చి అలరించారు. కార్యక్రమంలో ఇంచార్జ్ హెచ్ఎం చిలుకరాజు శ్రీనివాస్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, కవిత, ఇందిరా, పద్మజ, సైదులు, సత్యపాల్, అరుణ, శైలజ, మంజుల, శంకరయ్య, జానకి పాల్గొన్నారు.

ఘనంగా హిందీ దివస్

కట్టంగూర్ : మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం హిందీ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు హిందీ టీఎల్ఎం(టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్)మేళాను ప్రదర్శించారు. అనంతరం హిందీ టీచర్ మహాలక్ష్మికి శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం అంబటి అంజయ్య, ఉపాధ్యాయులు కసిరెడ్డి నర్సింహారెడ్డి, గఫూర్, సునంద, ఆంథోని, కనకదుర్గ, తేజ, నీరజ, సాహెద్, జయమ్మ ఉన్నారు.

చండూరులో..

చండూరు : చండూరు స్థానిక గాంధీజీ ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో జాతీయ హిందీ దివస్‌ను శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ కోడి శ్రీనివాసులు గాంధీజీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణ మూర్తి, నజీరుద్దీన్, కష్టయ్య, రాధిక, విజయ కుమారి, పుష్పీ బేగం , సంధ్యా రాణి, యాదయ్య పాల్గొన్నారు.

ఎత్తిపోతల పథకానికి డీపీఆర్ ఆమోదించాలి

చండూరు : డిండి ఎత్తిపోతల పథకానికి డీపీఆర్ ఆమోదించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండ శ్రీశైలం, రైతు సంఘం జిల్లా నాయకుడు మల్ల యాదయ్య కోరారు. శనివారం చండూరు మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం రెండవ రోజుకు చేరాయి. దీక్షలకు ఎమ్మార్పీఎస్ , బీఎస్పీ నాయకులు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో నారపాక అంజిమాదిగ, స్వామిట్ కిరణ్, పూదరి ధనుంజన్, మోగుదాల వెంకటేశం పాల్గొన్నారు.

క్లుప్తంగా

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి



ఉద్యోగులను సన్మానిస్తున్న నారాయణరెడ్డి

నల్లగొండ టౌన్: పెన్షనర్ల పెండింగ్ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని రిటైర్డు ఉద్యోగుల సంఘం బిల్డింగ్ కమిటీ చైర్మన్ గాయం నారాయణరెడ్డి కోరారు. శనివారం పెన్షనర్ల భవన్‌లో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో పుట్టిన రోజు వేడుకలు జరుపుకుంటున్న పెన్షనర్లను ఆయన సన్మానించారు. కార్యక్రమంలో కమిటీ నాయకులు గజవెల్లి సత్యం, యాద వాసుదేవ్, జిల్లా పుల్లయ్య, జి. సుధాకర్, శేషారెడ్డి, జెల్ల శ్రీశైలం, రఘునాథం, కేశవాచారి, రమేష్, రవి ప్రసాద్ పాల్గొన్నారు.

కాలనీకి సామగ్రి అందజేత



ఎన్‌జీజీ కాలనీ వాసులకు వంటపాత్రలు అందజేస్తున్న శ్రీనివాస్ దంపతులు

రామగిరి(నల్లగొండ): కాంగ్రెస్ నాయకులు ఇటుకల శ్రీనివాస్ శనివారం నల్లగొండ పట్టణంలోని 35వ వార్డు ఎన్‌జీజీ కాలనీ వాసులకు రూ. 25వేల విలువ గల మైక్ సెట్, రూ.40వేల విలువైన వంట పాత్రలు అందజేశారు. గణేశ్ మండపం వద్ద పూజలు నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి సహకారంతో వార్డులో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇటుకల మంగమ్మ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వివాహితపై లైంగిక దాడికి యత్నం

శాలిగౌరారం: ఇంట్లో చిన్నారితో ఉన్న వివాహితపై ఓ వ్యక్తి లైంగికదాడికి యత్నించాడు. శాలిగౌరారం మండలంలో ఆలస్యంగా శనివారం వెలుగులోకి వచ్చిన ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ఓ గ్రామానికి చెందిన వివాహిత ఈ నెల 8న రాత్రి తన కుమార్తెతో ఇంట్లో ఉండగా అదే గ్రామానికి చెందిన బొడ్డు సతీష్ ప్రవేశించాడు. ఆమెపై సతీష్ లైంగిక దాడికి యత్నించగా కేకలు వేయడంతో పారిపోయాడు. వ్యక్తిగత పనిపై బయటకు వెళ్లిన ఆమె భర్త రాత్రి కొంత ఆలస్యంగా ఇంటికి రాగా జరిగిన ఘటన గురించి చెప్పింది. బాధితురాలు ఆలస్యంగా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సైదులు తెలిపారు.

మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు బదిలీ

కనగల్ : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ మమత కేతేపల్లి ఆదర్శ పాఠశాలకు, 16మంది ఉపాధ్యాయులను ఇటీవల వివిధ పాఠశాలలకు స్థానచలనం కల్పించారు. కనగల్ మండలం బుడుమర్లపల్లి మాజీ సర్పంచ్‌లు కారింగు పార్వతమ్మజానయ్యగౌడ్‌లు బదిలీపై వెళ్లిన ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాధ్యాయులను శనివారం పాఠశాలలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ మామిడాల శివ, కందుల రమేష్, కందుల ప్రవీణ్, చెదురుపల్లి సైదులుగౌడ్, శీలం సైదులు తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్ ఫెల్లోషిప్ నూతన కమిటీ ఎన్నిక

నార్కట్‌పల్లి : నార్కట్‌పల్లి మండల పాస్టర్ ఫెల్లోషిప్ నూతన కమిటీని నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడు, సలహాదారుడిగా జాన్‌బాబు, మండల అధ్యక్షుడిగా జయరాజ్, ఉపాధ్యక్షుడిగా నామామోసెస్, ప్రధాన కార్యదర్శిగా అబ్రహం, ట్రెజరర్‌గా పరంజ్యోతి, కార్యదర్శిగా చింతసుధాకర్, సభ్యులుగా చింత పౌల్, దేవసరిపాల్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో వేముల హనోక్, అదిమళ్ల హనోక్, మర్రి రాజు, వేవ ప్రకాష్, కత్తుల యెహోవాదాస్, బాలరాజు ఉన్నారు.

పోషకాహారంపై అవగాహన

చిట్యాల: మండలంలోని సుంకెనపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషకాహారంపై అవగాహన కల్పించారు. గర్భిణులు, కిశోర బాలికలు, చిన్నారులు తీసుకోవాల్సిన పోషకాహార పదార్థాలను అంగన్‌వాడీ టీచర్‌లు ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం శాంతికుమారి, ఏఎస్ఎం పార్వతి, అంగన్‌వాడీ టీచర్‌లు భాగ్యమ్మ, రజిత సుజాత, సంధ్య పాల్గొన్నారు.

సామాజిక సేవపై అవగాహన కల్పించాలి

నల్లగొండ: పిల్లల్లో సామాజిక సేవపై అవగాహన కల్పించాలని సమాచారహక్కు పరిరక్షణ సమితి చైర్మన్ బొమ్మరబోయిన కేశవులు అన్నారు. శనివారం ఆయన కూతురు బొమ్మరబోయిన వేదశ్రీ పుట్టినరోజు వేడుకలను చారుమతి చైల్డ్ కేర్ సెంటర్లో నిర్వహించిన సందర్భంగా మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, దుశ్చర్ల సత్యనారాయణ, మానస, మామిడి పద్మ, సరళ,సైదులు, నాగార్జున, హేమలత, జయమ్మ పాల్గొన్నారు.

ప్రైవేటు ఉపాధ్యాయులకు సన్మానం హర్షణీయం





ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న డీఈఓ భిక్షపతి

• డీఈఓ భిక్షపతి

రామగిరి (నల్లగొండ): ఉపాధ్యాయ దినోత్సవంలో భాగంగా ట్రస్మా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు సన్మానం చేయడం హర్షణీయమని డీఈఓ భిక్షపతి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం నల్లగొండలోని చినవెంకట్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో 162మంది ప్రైవేటు ఉపాధ్యాయులను సన్మానించిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఏఎస్పీ రాములు నాయక్, జూలూరి రమేష్, సంపత్, కొలనుపాక రవికుమార్ పాల్గొన్నారు.

ప్రగతి పాఠశాల ఉపాధ్యాయులకు..

చిట్యాల: చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన ప్రగతి సాయి విద్యానికేతన్ పాఠశాలకు చెందిన జనార్దన్, శేఖర్, ధనలక్ష్మి, శిల్ప ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. వారిని శనివారం నల్లగొండలో జరిగిన కార్యక్రమంలో డీఈఓ భిక్షపతి సన్మానించి ప్రశంసాపత్రాలను అందజేశారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని ఆ పాఠశాల కరస్పాండెంట్ గుత్తా మహేందర్ రెడ్డి, హెచ్ఎం పంతంగి నర్సింహ, ఉపాధ్యాయులు అభినందించారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం





మాట్లాడుతున్న యోగా గురువు కమలేష్ పటేల్, హాజరైన ప్రజలు

• పద్మ విభూషన్ యోగా గురువు కమలేష్ పటేల్

రామగిరి(నల్లగొండ): యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని పద్మ విభూషన్ అవార్డు గ్రహీత, హార్ట్ ఫుల్‌నెస్ మెడిటేషన్ గ్లోబల్ గైడ్ కమలేష్ పటేల్ అన్నారు. నల్లగొండ పానగల్లులోని రామచంద్ర మిషన్ ధ్యాన కేంద్రాన్ని శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పని ఒత్తిడిలో ఉన్న వారు మెడిటేషన్ చేయడం తప్పనిసరి అన్నారు. యోగా చేయడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. యోగాసకులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం చెప్పారు. అనంతరం ధ్యాన కేంద్రాన్ని పరిశీలించారు. ధ్యాన కేంద్రం ఇంచార్జి ఎస్.వెంకటాచారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జోన్ కోఆర్డినేటర్ జి.నరేందర్‌రెడ్డి, జిల్లా కో ఆర్డినేటర్ ఎం.రామచంద్రారెడ్డి, సెంటర్ కో-ఆర్డినేటర్ ఎస్.జోగారెడ్డి పాల్గొన్నారు.

ఎన్ఎంఎంఎస్ మెటీరియల్ పంపిణీ

కేతేపల్లి: మండలంలోని భీమారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం పల్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్‌షిప్(ఎన్ఎంఎంఎస్) పరీక్ష మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ పల్‌రెడ్డి రాంరెడ్డి, డైరెక్టర్ నర్సింహారెడ్డి, పాఠశాల హెచ్ఎం కె.బిక్షమయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు.. అన్నదానాలు



నల్లగొండ : విద్యానగర్‌లో అన్నదానం చేస్తున్న డీఎస్పీ, మున్సిపల్ చైర్మన్



నకిరేకల్ : శివాజీనగర్‌లో గణేశ్ మండపంలో ఎమ్మెల్యే వీరేశం పూజలు



తిప్పర్తి : అన్నదానం చేస్తున్న నిర్వాహకులు



కనగల్ : దర్వేశిపురం ఆలయం వద్ద భక్తులకు అన్నదానం



నకిరేకల్ : చందుపట్లలో నిర్వహిస్తున్న గణేశ్ నిమజ్జన శోభాయాత్ర



నార్కట్‌పల్లి మండలం చెర్వుగట్టులో అన్నదానం చేస్తున్న నిర్వాహకులు